సనాతన ధర్మ గ్రంథం ప్రతి పాఠశాలలో ఉండాలి

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ కె.వి. రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, మార్చి 1: రాచకొండ మల్లికార్జున రావు రచించిన సనాతన ధర్మం గ్రంథం ప్రతి పాఠశాలలో ఉండవలసిన పుస్తకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. యువకళావాహిని ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత రాచకొండ మల్లికార్జున రావు రచించిన సనాతన ధర్మం గ్రంథావిష్కరణ కార్యక్రమం రెడ్‌హిల్స్‌లో గల రమణాచారి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. గ్రంథాన్ని ఆవిష్కరించిన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధర్మం కోసం పాటుపడుతూ జీవనం సాగించాలని ఆకాంక్షించారు. సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ.. నేటి అధునాతన సమాజానికి సనాతనధర్మం గ్రంథం ఎంతో అవసరమని అన్నారు. సాహితీవేత్తలు శ్రీధర ప్రభావతి, గుదిబండ వెంకటరెడ్డి, రాచకొండ శేషాద్రి, సినీ రచయిత డాక్టర్ పి. రాజేంద్రకుమార్, యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మాతురి నృత్య శిక్షణ

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఫోక్ ట్రైబల్ కల్చరల్ అసోసియేషన్, రాజ్ బహదూర్ వేంకటరామరెడ్డి మహిళా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 25రోజులుగా జరిగిన మాతురి నృత్యం వర్క్ షాపు శనివారంతో ముగిసింది. సింగిడి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు విశ్వకర్మ నేతృత్వంలో 20మంది విద్యార్థినులు మాతురి నృత్యాన్ని నేర్చుకుని వేదికపై ప్రదర్శించి ఆహుతుల కరతాళధ్వనులందుకున్నారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్యుతాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సిందూరి దేవి, కల్చరల్ కమిటీ డాక్టర్ సుమిత్ర జైస్వాల్ పాల్గొన్నారు.

– తెలుగుయూనివర్సిటీ, మార్చి 1

నకిలీ విలేకరి అరెస్ట్

మెహిదీపట్నం మార్చి 1: ఎన్నారై వద్ద డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన నకిలీ విలేకరిని ఆసిఫ్‌నగర్ పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. యూనిస్ అనే వ్యక్తి టీజీఎన్ ఛానల్ విలేకరిని మైదిపట్నం ప్రియా కాలనీలో ఓ ఎన్నారై భవన నిర్మాణదారుడిని రూ.15 లక్షల ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే జీహెచ్‌ంసీలో ఫిర్యాదు చేసి కూలగొట్టిస్తానని బెదిరించాడు. దీంతో బాధితుడు ఆసిఫ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం సాయంత్రం పోలీసులు యూనిస్‌ను అరెస్ట్ చేసి రిమైండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం ఎందుకు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ప్రాజెక్ట్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 1: అంబర్ పేట మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం ఎందుకు చేస్తున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ప్రశ్నించారు. శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆయన ఈశ రోహిణి, ఏఈ ప్రశాంతితో పాటు పలువురు ప్రాజెక్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతని ఆయన అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్‌లో అంబర్ పేట మూసారాంబాగ్ ఒక విశిష్టమైన ప్రాంతమని దిల్‌సుఖ్‌నగర్ నుంచి అంబర్ పేట్, ఛే నంబర్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే వాహనదారులు, మరో పక్క ఉస్మానియా యూనివర్సిటీ, తార్నాక వైపు సికింద్రాబాద్ ప్రయాణించే ప్రయాణికులు మూసరాంబాగ్ బ్రిడ్జి పై నుంచి వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో పాటు ప్రతి ఏటా వాన కాలంలో వర్షాలు కురిసినప్పుడు బ్రిడ్జి వరదనీటిలో మునిగిపోతుందని తెలిపారు. ఈ క్రమంలో బ్రిడ్జికి ఇరువైపులా వాహనాలు, పాదచారుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతూ ఉండటంతో సమస్యలు నివారించే క్రమంలో రూ.52 కోట్ల అంచనా వ్యయంతో 220 మీటర్లు పొడవు, 29.5 మీటర్లు వెడల్పు , వంతెనకు ఇరువైపులా 3.5 మీటర్ల కాలిబాటతో మూసారాంబాగ్ నూతన బ్రిడి నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 2023 లో శంకుస్థాపన చేసిందని అన్నారు. మూసీపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలని ప్రారంభంలో నిర్ణయించామని తెలిపారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి పనుల జాప్యం వలన వాహనదారులు గోల్నాక కొత్త బ్రిడ్జి నుంచి చుట్టూ తిరుగుతూ వెళ్లలేక అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 15 నెలలపై గడుస్తున్నా ఇప్పటికీ వంతెనల నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతుందో అంతుచిక్కడం లేదని ప్రశ్నించారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరతగదిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు.

సమాజం కోసం శ్రమించిన వీరులను స్మరించుకోవాలి

సదస్సులో మాట్లాడుతున్న తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

చార్మినార్,మార్చి 1: సమాజ క్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన వీరులను నిత్యం స్మరించుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం సిటీ కాలేజీలో నిర్వహించిన చరిత్ర విస్మరించిన వారి త్యాగాలను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్య త అన్నారు. చరిత్ర విస్మరించిన యోధురాలు, లోకమాత అహల్యాబాయి హోల్కర్ మూడువందల జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్ఫూర్తిదాయకమైన అహల్యాబాయి పాలనా విధానాలు, ఆమె చేసిన ప్రజోపయోగకరమైన కార్యక్రమాలను గురించి తెలుసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన అహల్యాబాయి మూడు శతాబ్దాల పూర్వం పురుషులకు మాత్రమే పరిమితమైన రాజ్యాధికారాన్ని పొంది తన పాలనా కాలంలో అనేక సంస్కరణలు చేశారని గుర్తు చేశారు. తన రాజ్యంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేయటమే కాక, దేశ వ్యాప్తంగా అనేక దేవాలయాల నిర్మాణం, పునరుద్ధరణ చేసిన వితరణశీలి అని కొనియాడారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్, సదస్సు నిర్వాహకులు ఆచార్య ఏలూరి యాదయ్య ,వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా, కె.భాస్కర్, పర్వతాలు, ఆది రమేశ్, కమల సుధారాణి, తిరుపతి,చిత్తరంజన్, ఆనంద్, నాగరాజు, కృష్ణవేణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఏర్పాట్లపై సమావేశం

అబిడ్స్, మార్చి 1 : రాబోయే శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర విషయమై భాగ్యనగర శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ భగవంతరావు, అధ్యక్షుడు అధ్యక్షతన జరుగగా ప్రధాన కార్యదర్శి గోవింద్ రాటి, రామ్ రాజు, కరోడి మాల్, నరసింహ పూరీయ, మెట్టు వైకుంఠం, మహేంద్ర వ్యాస్ పాల్గొని చర్చించారు. ఏప్రిల్ ఆరవ తేదీన జరగనున్న శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్ల విషయమై చర్చించి హిందూ సోదరులంతా అధిక సంఖ్యలో ఊరేగింపు శోభాయాత్రలో పాల్గొనేలా చూడాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న డాక్టర్ భగవంతరావు తదితరులు

వీడీసీసీ రోడ్డు పూర్తి

ప్రజలకు అంతర్గత రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపరచడానికి అధికారులు కృషి చేస్తున్నారు. టోలిచౌకి సమతా కాలనీలో చేపట్టిన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం తెల్లవారుజామున పూర్తయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ రషీద్ ఫర్హాజుద్దీన్, ఏఈ మోహన్ రావు తోపాటు, ఎంఐఎం నాయకులు పర్యవేక్షించారు.

– మెహదీపట్నం, మార్చి 1

అహల్యా బాయి హోల్కర్ జయంతి వేడుకలు

సమావేశంలో పాల్గొన్న సెంటర్ ఫర్ పాజిటివ్‌లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కవిత

సుల్తాన్‌బజార్, మార్చి 1: అహల్య బాయి హోల్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి తరం మహిళలు ఆమె బాటలో నడవాలని సెంటర్ ఫర్ పాజిటివ్ లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌతవరం చంగాల కవిత అన్నారు. శనివారం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఏబీఆర్ఎస్ఎంల సంయుక్త ఆధ్వర్యంలో అహల్య బాయి హోల్కర్ 300 జయంతి వేడుకలను పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ మె మాట్లాడుతూ.. అహల్య బాయి జీవితం ఎంతో గొప్పదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ హిందీ డాక్టర్ జె.ఎన్. జగన్ మాట్లాడుతూ ఏబీ ఆర్ఎస్ఎం ముఖ్య కార్యకర్త అహల్య బాయి హోల్కర్ 30 సంవత్సరాల పాలనను, ఆమె ఘన కీర్తిని ఈ సందర్భంగా కొనియాడారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ మా ట్లాడుతూ ఈ సమావే శాన్ని నిర్వహించేందుకు అనుమతినిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ కు, ఏబీ ఆర్ఎస్ఎంలకు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన డిజిటల్ వ్యాపార పురోగతి సదస్సు

సదస్సులో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 1 : డిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకుని వ్యాపార రంగంలో విప్లవాత్మకమైన మార్పులతో పురోగతిని సాధించాలని వక్తలు సూచించారు. కింగ్‌కోఠిలో గల సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఎంబ్రాసింగ్ ద డిజిటల్ ఏజ్ స్ట్రాటజీస్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ బిజినెస్ అండ్ బిల్డింగ్ రిసిలెంట్ ఈకో సిస్టమ్స్ అనే అంశంపై జరిగిన జాతీయ స్థాయి సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సదస్సులో సీటీఓ రీ సస్టెనబుల్ లిమిటెడ్ గ్లోబల్ ఛీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ డాక్టర్ సుజీవ్ నాయర్, ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి వై.జహంగీర్ పాల్గొని డిజిటల్ టెక్నాలజీని అన్వయించుకుని వ్యాపారాల అభివృద్ధి పాత్రపై ప్రసంగించారు. సాంకేతికత పురోగతితో వేగంగా ఫైనాన్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్, హ్యూమన్ రీసోర్సెస్ మేనేజ్‌మెంట్ వంటి పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులను చేసుకుని సామర్థ్యాన్ని పెంచుకోవలసిన అంశాలపై లోతైన విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు. స్థిరమైన పద్ధతులను అవలంభిస్తూ వ్యాపారాలు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రకృతి దృశ్యానికి ఎలా ఉంటాయనే దానిపై సదస్సులో పాల్గొన్న నిపుణులు తమ జ్ఞానాన్ని, అనుభవాన్ని పంచుకున్నారు. నిపుణులు డాక్టర్ సీమ నజినీన్, వినోద్ జేమ్స్, యోగేశ్, శ్రీనివాస్ దుల్పల, డాక్టర్ ప్రమాద వర్మవి, ప్రొఫెసర్ ఎ. పాట్రిక్, డేవిడ్ మారియో, అనురాధారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ కె.మర్రెడ్డి, ప్రిన్సిపాల్ ఆంటోనీ సాగయరాజా, వైస్ ప్రిన్సిపాల్ ఎ.ప్రణీత, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ నగునూరి శ్రీనివాస్, ప్రొఫెసర్ అనిత పాల్గొని ప్రసంగించారు.

లక్ష డప్పులు వేల గొంతులకు వచ్చిన డబ్బులు మాదిగ అమరవీరుల కుటుంబాలకు ఇవ్వాలి

బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్తున్న పిడమర్తి రవి తదితరులు

రవీంద్రభారతి, మార్చి 1: మాదిగ అమరవీరులపై మంద కృష్ణ మాదిగకు ప్రేమ ఉంటే లక్ష డప్పులు, వేలగొంతుల కార్యక్రమానికి వచ్చిన డబ్బులను అమరవీరుల కుటుంబాలకు ఇవ్వాలని మందకృష్ణ మాదిగకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి సవాల్ విసిరారు. మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బషీర్‌బాగ్‌లోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అబిడ్స్‌లోని పొన్నాల సురేందర్ మాదిగ విగ్రహం వరకు మాదిగ అమరవీరుల సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. తెలంగాణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వసూలు చేసిన కోట్ల డబ్బులు మాది గ అమరవీరుల కుటుంబాలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాల వర్గీకరణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను ఏ రోజు మందకృష్ణ మాదిగ పట్టించుకోలేదని కేవలం వ్యక్తిగత అస్తిత్వం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జతకట్టి తన కుటుంబం ఆర్థికంగా సెటిల్‌కావడానికి ఎ మ్మార్పీఎస్ ఉద్యమాన్ని వాడుకున్నారని విమర్శించారు. దేశ ప్రధాని నరేందర్‌మోదీ రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో కూడా అమరవీరుల సంక్షేమం గురించి ఒక్కమాట చెప్పలేదని అన్నారు. ఇప్పుడైనా మాదిగ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మీసాల మల్లేశం, నంద్రు నరసింహామాదిగ, డాక్టర్ బొమ్మర స్టాలిన్, కేసుబాబు, బోరెల్లి సురేశ్, బోయేని ఎల్లేశ్, మొగులయ్య, వరలక్ష్మి, నక్క మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పద్మ

పద్మకు నియామకపత్రం అందజేస్తున్న ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పి.శివనాగేశ్వరరావు

రవీంద్రభారతి, మార్చి 1: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగపురం పద్మను నియమిస్తూ ఆపార్టీ జాతీయ కార్యదర్శి పి.శివ నాగేశ్వరరావుగౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి సదస్సులో పి. శివనాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రి రామ్‌దాస్ అతేవాలే పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. రమేశ్, రత్న ప్రసాద్, రోజరాణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

CAUTION NOTICE

The general public is hereby informed that 1) Dr **J.Tilak Jyothi @ Tarigopula Tilak Jyothi Wo Dr J.Hanmanth Rao 2) Dr. Jonnada Hanumanth Rao S/o. Late Sri J.Satyanarayana Both R/o H.No.19-1-740/A, Maharajgunuj, Hyderabad** (Both being Overseas Citizen of India Card Holders), have agreed to sell their Property bearing **Premises No.13-6-460/11 and 13-6-460/11/1 together admeasuring 500 Sq.yrds, situated at Mahesh Nagar, Besides MNR School, Gudimalkapur, Hyderabad,** to my Client DRC AGRO a Partnership Firm represented by Devara Rajeshwar having its office at 100/A, Sri Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyderabad, and have received substantial amounts through Bank Transfers & Cash towards Part of Sale Consideration.

That suppressing the said agreement with my client, the above persons are making efforts to alienate the property to third parties with a malafide intention to harass and cause loss to my client and as such my client has already initiated action against the above named persons including issuance of Legal Notices calling upon them to execute Registered Sale Deed.

Therefore the General Public is hereby informed and cautioned not to enter into any kind of Transaction with the above named 1) Dr J.Tilak Jyothi @ Tarigopula Tilak Jyothi W/o Dr J.Hanmanth Rao 2) Dr Jonnada Hanumanth Rao S/o Late Sri J.Satyanarayana in respect of the above mentioned property lest they would be doing so at their own risk and responsibility.

Place: Hyderabad.
Date: 02-03-2025

Sd/- M.Vidya Sagar, Advocate
13-6-460/115, Mahesh Nagar Colony,
Gudimalkapur,Hyderabad
Mobile: 99480 46972

అన్నదానం

మెహదీపట్నం, మార్చి 1: కార్వాన్ నియోజకవర్గంలో లంగర్ హౌస్ డివిజన్ అంబేద్కర్ నగర్ గుండు పోచమ్మ ఆలయం వద్ద అమావాస్య పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

గోల్నాకలో వ్యభిచార గృహం

గోల్నాక, ఫిబ్రవరి 1: వ్యభిచార ముఠా గట్టు రట్టయింది. గోల్నాకలో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వహకుడితో పాటు ఓ విటుడిని అంబర్ పేట పోలీసులు అరెస్టు చేశారు. ఇన్ స్పెక్టర్ డి.అశోక్ వివరాల ప్రకారం.. లైబీరియా దేశానికి చెందిన తిమోతీ బార్చి(30) డిగ్రీ చదుతూ గోల్నాక జిందాతిలస్మాత్ వద్ద ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు పోలీసులకు పక్కా సమాచారం అందడంతో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. తిమోతీ బార్చితో పాటు విటుడు లింగాల బాల్‌రెడ్డి, ఉగాండాకు చెందిన నలుగురు, కెన్యాకు చెందిన ఓ యువతిని రెస్క్యూ హోంకు తరలించి కేసు నమోదు చేశారు.

నాందేడ్ రైల్లో దొంగతనం

కాచిగూడ, మార్చి1: నాందేడ్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. ఔరంగాబాద్‌కు చెందిన సంగీవి అన్సా రి (28) నాందేడ్ రైల్లో కాచిగూడ కువ స్తుండగా నిజాంబాద్ రైల్వే స్టేషన్‌లో బ్యాగును చూసుకునేసరికి అందు లో ఉన్న 10 గ్రాముల బంగారు ఆభరణా లు కనిపించలేదు. బాధితురాలు శనివారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నిజాంబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

ఫతేనగర్‌లో కార్డన్ సెర్చ్

సిటీబ్యూరో, మార్చి 1 : గంజాయి విక్రయాలపై దూల్‌పేటలో అధికారులు డేగ కన్ను పెట్టడంతో వ్యాపారులు ఫతేనగర్‌కు మకాం మార్చారు. సమాచారం అందుకున్న ఆబ్కారీ అధికారులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి, శనివారం స్థానికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 40 మంది ఆబ్కారీ పోలీసులతో నాలుగు బృందాలుగా ఏర్పడి ఫతేనగర్, దాని పరసరప్రాంతాలను జల్లెడ పట్టా రు. వాహనాలను తనిఖీ చేయడంతో పాటు అనుమానిత ఇండ్లలో సోదాలు చేశారు. ఈఎస్ ప్రదీప్‌రావు పర్యవేక్షణలో ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, నాగరాజు, చంద్రశేఖర్, బిక్షా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడులో నలుగురు ఎస్సైలు, 40 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

హలీం అమ్మకాలు ప్రారంభం

మెహదీపట్నం : రంజాన్ మాసం ప్రారంభం కావడంతో నగరంలో హలీం అమ్మకాలు షురూ అయ్యాయి. టోలిచౌకి లోని ఇంపీరియల్ రెస్టారెంట్లో శనివారం రాత్రి బిగ్‌బాస్ ఫేమ్ సినిమా నటుడు అనిల్ రాథోడ్, మిస్ ఇండియా తెలంగాణ 2023 ఉర్మిళ చౌహాన్లతో కలిసి రెస్టారెంట్ , ప్రతినిధి ఫారూఖ్ హలీం అమ్మకాలను ప్రారంభించారు.

ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జాజులు లింగంగౌడ్

రవీంద్రభారతి, మార్చి1: ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లో మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యకోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలు రాయలేక కూలీలుగా మారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల చెల్లిస్తేనే పరీక్ష హాల్‌టిక్కెట్లు, సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో చాలా మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువులకు దూరమవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేస్తామని, బీసీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తరువాత బీసీ విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా బడా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా పేద విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు తలెత్తుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర శ్రీనివాస్‌గౌడ్, బండి నరేశ్, చంద్రమోహన్‌రాయ్, గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని దేశాభివృద్ధికి పాటుపడాలి

పూర్వ విద్యార్థి సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు

అబిడ్స్, మార్చి 1 : విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాల పేరు నిలబెడుతూ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని ఏవీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఆచార్య కొండా రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం నాంపల్లి కట్టెల మండిలోని ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాలలో సోలార్ పవర్ సిస్టం అందించిన పాఠశాల పూర్వ విద్యార్థి సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాల కట్టెల మండి పూర్వ విద్యార్థి 1985-86 పదవ తరగతి, ప్రస్తుతం కెనరా బ్యాంక్ ఏజీఎం గా పనిచేస్తున్న రాంప్రసాద్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) చైల్డ్ వుడ్ ఆక్టివిటీ స్కీమ్ ద్వారా రూ.1,50,000 సోలార్ పవర్ సిస్టమును పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ ను సన్మానించిన అనంతరం ప్రొఫెసర్ కొండా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలకు సేవ చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎం. వివేకన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి పౌరులుగా తయారు కావాలని సూచించారు. రాంప్రసాద్ మాట్లాడుతూ.. చిన్నప్పుడు ఈ పాఠశాలలో చదువుకున్న విషయాలను జ్ఞాపకం చేసుకుంటూ మీరు కూడా నాలాగే గొప్ప వ్యక్తులుగా తయారై చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సేవ చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా బాల్యమిత్రుడైన రాంప్రసాద్ నాతో పాటు ఇదే పాఠశాల లో చదువుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హేమ, మంజుల, సునీత, జ్యోతి, ప్రియా, కవిత, సంగీత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసుల ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఉపయుక్తంగా ఉంటాయి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : మానసిక ఉల్లాసానికి న్యాయవాదులు ఆటలు ఆడాలని తెలంగాణ హైకోర్టు జడ్జి సూరపల్లి నంద అన్నారు. జీజేఆర్ కప్ పేరిట ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి అతిథిగా ఆమె హాజరయ్యారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 జట్లు టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులందరినీ ఆమె అభినందించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనేందుకు తాను సైతం ఆసక్తి చూపిస్తానని అన్నారు. మహిళా క్రికెట్ జట్లు కూడా టోర్నీలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. గెలుపోటములు సహజమని, క్రికెట్ టోర్నీలో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కోర్టు కేసులతో ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఉపయుక్తంగా